## స్మార్ట్ కిడ్జ్‌లో ఉత్సాహంగా వన మహోత్సవం



3 లో

కెరటం ( సామాన్యుడి ఆయుధం ) న్యూస్
శనివారం 06, జూలై 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# కర్షకుడిలా



2 లో

## కలియతిరిగిన కలెక్టర్ ముజామిల్ ఖాన్...

- తల్లాడ మండలం మిట్టపల్లిలో రైతులను కలిసిన కలెక్టర్
- పొలాల వద్దే ప్రత్యేక సమావేశం...
- కలెక్టర్‌ను చూసి ఆనందం వ్యక్తం చేసిన అన్న దాతలు

ఆయన ఓ జిల్లా కలెక్టర్... అయినా... దేశానికి అన్నం పెట్టే అన్నదాతల వద్దకు సామాన్యుడిలా కాలినడకన వెళ్ళారు... రైతుల కష్టాలను... నుతన సాగు పద్ధతులను స్వయంగా తెలుసుకోవాలని రైతు మాదిరిగా... పొలం గట్లపై నడుస్తూ వరి మడుగులో రైతులతో కలిసి తిరిగారు... ప్యాంట్ పైకి మలిచి... ఓ చేతిలో బూట్లు పట్టుకొని... అచ్చమైన రైతు బిడ్డలా పొలాల వెంట అడుగులు వేశారు.. బురద మడుల్లో, పొలం గట్లపై రైతులతో కలిసి తిరిగారు. సాగు పద్ధతులు అడిగి తెలుసుకుంటూ వారిలో ఒకడిలా మారిపోయారు...

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్





## బొగ్గు వేలం ఆపే వరకు పోరాటం

- కలెక్టరేట్ వద్ద లెఫ్ట్ ఆందోళన
- మద్దతుగా నిలిచిన కార్మిక సంఘాలు

3 లో




## రేపు జిల్లాకు ఎంపీ రఘురాంరెడ్డి

- ప్రమాణ స్వీకారం తర్వాత తొలిసారి ఖమ్మానికి

4



## విషజ్వరాలతో మంచాన పడిన చిన్న కిష్టాపురం ప్రజలు..

4 లో



# కర్షకుడిలా



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఆయన ఓ జిల్లా కలెక్టర్... అయినా... దేశానికి అన్నం పెట్టే అన్నదాతల వద్దకు సామాన్యుడిలా కాలినడకన వెళ్ళారు... రైతుల కష్టాలను... నుతన సాగు పద్ధతులను స్వయంగా తెలుసుకోవాలని రైతు మాదిరిగా... పొలం గట్లపై నడుస్తూ వరి మడుగులో రైతులతో కలిసి తిరిగారు... ప్యాంట్ పైకి మలిచి... ఓ చేతిలో బూట్లు పట్టుకొని... అచ్చమైన రైతు బిడ్డలా పొలాల వెంట అడుగులు వేశారు.. బురద మడుల్లో, పొలం గట్లపై రైతులతో కలిసి తిరిగారు. సాగు పద్ధతులు అడిగి తెలుసుకుంటూ వారిలో ఒకడిలా మారిపోయారు...

ఖమ్మం జిల్లా తల్లాడ మండలంలో శుక్రవారం జరిగిన కలెక్టర్ ముజామిల్ ఖాన్ పొలాల పర్యటన సర్వత్రా అసక్తిని కలిగించింది.. అనుకొని అతిథిలా వచ్చిన జిల్లా కలెక్టర్ ను చూసి అక్కడున్న రైతులు ఆశ్చర్య పోవడంతో పాటు ఆనందం వ్యక్తం చేశారు. నిత్యం శీతల గదుల్లో ఉండి ఫైళ్లు తిరగేస్తూ జిల్లాను అభివృద్ధి పదాన నడిపే కలెక్టర్ గారు పొలం వద్దకు రావడంతో అన్నదాతలు ఆయనతో ఆనందంగా గడిపారు.

**సామాన్యుడిలా రైతులతో కలిసిపోయిన జిల్లా కలెక్టర్**

రైతుల సమస్యలపై ప్రత్యేకంగా పొలాల వద్దే సమావేశమయ్యారు... ఈ సందర్భంగా కలెక్టర్ రైతులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు....

**ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటాం... కలెక్టర్**

నారు మడి నుంచి పంట అమ్మకం వరకు ప్రతి దశలో రైతుకు అండగా ఉంటూ అవసరమైన సలహాలు, సూచనలు అందజేసి రైతు లాభదాయక సాగు చేసే దిశగా అధికారులు పని చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ తల్లాడ మండలం మిట్టపల్లి గ్రామంలో వరి నాట్లున్న రైతుల పొలాలను పరిశీలించి, సాగు పద్ధతులను, పంటలో వచ్చే లాభం, సాగులో ఎదురవుతున్న ఇబ్బందులు, తదితర అంశాలపై రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వ్యవసాయంలో నారుమడి దగ్గరి నుంచి రైతులు పంట కోసి అమ్మకం చేసే వరకు ప్రతి దశలో రైతులకు అందుబాటులో ఉంటూ వారికి అవసరమైన సలహాలు, సూచనలు అందజేస్తూ అధిక లాభం పొందే విధంగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని తెలిపారు. నాట్లు వేయడానికి ఎంత పెట్టుబడి అవుతుంది, పంటకు రోగాలు వస్తే వాడే పురుగు మందులు, ఎరువుల లభ్యత పురుగు మందుల లభ్యత, పంట దిగుబడి, కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, ధాన్యం మిల్లులకు తరలింపు, రైతులకు జరిగే చెల్లింపు, తదితర ప్రతి దశలో రైతులకు అండగా ఉంటూ అవసరమైన సలహాలు, సూచనలు అందజేయాలని అన్నారు. నూతన సాగు పద్ధతులను రైతులకు వివరిస్తూ, తక్కువ పెట్టుబడితో అధిక లాభం వచ్చే విధంగా సూచనలు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పంట కొనుగోలు సమయంలో వరి ధాన్యం తరుగు గురి కాకుండా జల్లెడ పట్టి, నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తేవాలన్నారు. జిల్లా కలెక్టర్ స్వయంగా రైతులతో కలిసి పొలంలో వెదజల్లే పద్ధతిలో వరి నాటు పద్ధతిని గమనించి, పొలంలో దిగి స్వయంగా చేపట్టారు. వ్యవసాయ క్షేత్రం ప్రక్కనే రైతులతో నేలపై కూర్చుని వ్యవసాయ పద్ధతులు, పెట్టుబడి ఖర్చు, దిగుబడి, మార్కెటింగ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆధునిక పద్ధతులు అవలంభించి, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం పొందేలా చూసుకోవాలన్నారు. వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలు పాటించాలన్నారు. ధరణి దరఖాస్తులపై సమస్యలు అడిగి తెలుసుకుని, వారికి సమాధానాలు ఇచ్చారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి విజయనిర్మల, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు నర్సింహారావు, మండల వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు తదితరులు ఉన్నారు.

## నర్సాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో

# ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు



**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం :** మండల పరిధి నర్సాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇటీవల పదోన్నతి పొంది, బదిలీల పై వెళ్లిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయుల కు శుక్రవారం నర్సాపురం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులు ఆత్మీయ వీడ్కోలు పలికారు ఈ వీడ్కోలు సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ బోళ్ల వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు పదోన్నతి మరియు బదిలీలు పొందిన ఉపాధ్యాయులను ఈ సందర్భంగా అభినందిస్తూ భవిష్యత్ లోను ఉద్యోగ బాధ్యతలలో నిబద్దతో పనిచేస్తూ విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేయాలనీ కోరారు. పదోన్నత పొంది బదిలీ పై వెళ్లిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి బదిలీ అవ్వడం అనేది తప్పనిసరి అని తాను పనిచేసిన ప్రాంతంలో విద్యార్థులకు ఆ ప్రాంత ప్రజలకు చేసిన సేవలు శిరస్థాయిగా ఉంచుతాయని ఈ పాఠశాలలో పనిచేసిన కాలంలో తెలుసుకున్న నేర్చుకున్న క్రమశిక్షణను భవిష్యత్తు కాలంలో కూడా అదే నిబద్ధతను పాటిస్తూ పని చేస్తామని వారు ఈ సందర్భంగా తెలిపారు పదోన్నతి పొంది బదిలీలపై వెళ్లిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులైన రాంప్రసాద్, గాంధీ, శ్రీను, కృష్ణ వేణి లు పాఠశాల సైన్స్ ల్యాబ్ మెటీరియల్ కోసం ఆరు వేల రూపాయలు , సీత, సరస్వతి లు జాతీయ నాయకుల చిత్రపటాల కోసం మూడు వేల రూపాయలను పాఠశాలకు విరాళాముగా అందించగా .పదోన్నతి పొందిన పన్నాలాల్, నాగమణిలు విద్యార్థులకు మిఠాయిలను అందచేశారు.అనంతరం పన్నాలాల్, రాంప్రసాద్, గాంధీ, శ్రీను,నాగమణి, తులసి, సరస్వతి, సీత లకు వీడ్కోలు పలుకుతూ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

# భూకబ్జా, అక్రమ నిర్మాణం పై జిల్లా కలెక్టర్‌కు వినతి



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** కొంత మంది తమ స్థలాన్ని ఆక్రమించుకోవడమే కాకుండా అక్రమంగా నిర్మాణ పనులు ప్రారంభించారని, మహిళలు అని కూడా చూడకుండా తమపై భౌతిక దాడులకు పాల్పడు తున్నారని , తమకు తగిన న్యాయం చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ ముజ మ్మిల్ ఖాన్ కు వివిధ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో బాధితులు శుక్రవారం వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజ మ్మిల్ ఖాన్ బాధితులు అందజేసిన ఫిర్యాదును అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్, ఖమ్మం నగర ఏసీపీ లకు పంపించారు. వినతి పత్రం సమర్పించిన బృందంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె వి .కృష్ణారావు , మహాత్మా జ్యోతిబా పూలే సొసైటీ అధ్యక్షులు పీ.విజయకుమార్ , రిటైర్డ్ సీఐ పుల్లూరి నాగయ్య , లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు బద్రు నాయక్ ,తెలంగాణ జన సమితి నగర అధ్యక్షుడు జంగిపల్లి రవి , వీరా నారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా గౌరవ అధ్యక్షురాలు షేక్. నజిమా, జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి , నాయకురాలు జ్యోతి, ఉద్యమకారులు శ్రీను వాస్ నాయక్, దేవళ్ళ నాగేశ్వరరావు, బాలిన భాస్కర్, ప్రణయ్,బాధితులు చేపూ రి పద్మ , శ్రావణి , నైనిషా తదితరులు ఉన్నారు.

# బొగ్గు వేలం ఆపే వరకు పోరాటం

- **కలెక్టరేట్ వద్ద లెఫ్ట్ ఆందోళన**
- **మద్దతుగా నిలిచిన కార్మిక సంఘాలు**

**ఖమ్మం కలెక్టరేట్, కెరటం న్యూస్ :** బొగ్గు బ్లాకుల వేలం నిలిపి వేసే వరకు పోరాటం కొనసాగిస్తామని వామపక్ష పార్టీలు స్పష్టం చేశాయి. కేంద్ర ప్రభుత్వం బొగ్గు బ్లాకుల వేలం వేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా, ఆందోళన నిర్వహించాయి. ఈ సందర్భంగా సిపిఐ, సిపిఎం, సిపిఐ(ఎంఎల్) మాస్లైన్ పార్టీల నేతలు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించేందుకు ఉవ్విళ్లు ఊరుతుందన్నారు. ఇప్పటికే ఖ్యాతిగడించిన సంస్థలను కార్పొరేట్ శక్తులకు అప్పగించిన బిజెపి ప్రభుత్వం ఇప్పుడు ఖనిజ సంపదను అప్పగించేందుకు పూనుకుందని వామపక్ష నేతలు ఆరోపించారు. వందేళ్ల పైబడి చరిత్ర కలిగిన సింగరేణి ఆధ్వర్యంలో బొగ్గు ఉత్పాదన జరుగుతుందని యేటా కోట్లాది రూపాయల లాభాన్ని ఆర్జిస్తున్న సింగరేణిని కాదని తెలంగాణలోని బొగ్గు బ్లాకులను వేలం వేయడాన్ని నిరసిస్తున్నామన్నారు. తెలంగాణ పరిధిలోని బొగ్గు నిక్షేపాల వెలికితీతను సింగరేణికే అప్పగించాలని వారు డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో సింగరేణి క్రమేపి నిర్వీర్యమైందని సింగరేణి నిర్వీర్యతకు పాలక వర్గాలే కారణమని వారు ఆపించారు. లక్ష మంది కార్మికులతో భాసిల్లిన సింగరేణి ఇప్పుడు 40వేల మంది కార్మికులకు దిగజారిందని ఈ పరిస్థితి నుంచి సింగరేణిని పరిరక్షించాలంటే బొగ్గు బ్లాకుల కేటాయింపే ఏకైక మార్గమన్నారు. ఇప్పటికే రెండు బొగ్గు బ్లాకులను ప్రైవేటు సంస్థలకు కేటాయించారని మరికొన్ని బొగ్గు బ్లాకులను కేటాయించాలని చూస్తే సహించబోమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సైతం బొగ్గు బావుల ప్రైవేటీకరణను అడ్డుకునేందుకు సిద్ధం కావాలన్నారు. చర్చల ద్వారా పని జరగనప్పుడు ఆందోళన ఒక్కటే మార్గమని వారు తెలిపారు. బిజెపి బొగ్గు బ్లాకుల వేలాన్ని ఉపసంహరించుకోని పక్షంలో ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రాష్ట్ర నాయకులు మహ్మద్ మౌలానా, దండి సురేష్, జమ్ముల జితేందర్‌రెడ్డి, ఎస్ కె జానిమియా, సిపిఎం నాయకులు నున్నా నాగేశ్వరరావు, యర్రా శ్రీకాంత్, కళ్యాణం వెంకటేశ్వరరావు, యర్రా శ్రీను, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు ఆవుల అశోక్, సివై పుల్లయ్య, కె. అర్జునరావు, సిపిఐ, సీపీఎం, న్యూడెమోక్రసీ నాయకులు ఏపూరి లతాదేవి, సిద్దినేని కర్ణకుమార్, కింగు నర్సింహారావు, తాటి వెంకటేశ్వరరావు, సిహెచ్ సీతామహాలక్ష్మి, దండు ఆదినారాయణ, ఏపూరి రవీంద్రబాబు, శివరామకృష్ణ, ఏఐటియుసి అధ్యక్ష, కార్యదర్శులు గాదె లక్ష్మీ నారాయణ, తోట రామాంజనేయులు, మేకల శ్రీనివాసరావు, ఎనికె సైదులు, శ్రీనివాస్, బి. యాకయ్య, మీరా, శిరోమణి తదితరులు పాల్గొన్నారు.




# ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ ఎఫ్ నేత రాంబాబు మృతికి ఘననివాళులు



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** ఆర్టీసీ ఖమ్మం డిపో ఉద్యోగి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు అనుబంధం) ఖమ్మం రీజియన్ సహాయ కార్యదర్శి అయినాల రాంబాబు ఆకస్మిక మరణం పట్ల స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఖమ్మం రీజియన్ మరియు డిపో కమిటీలు సంతాపం ప్రకటించాయి.గురువారం రాత్రి తుదిశ్వాస విడిచిన రాంబాబు భౌతిక దేహాన్ని ఖమ్మం శ్రీ శ్రీ 2 టవర్స్ లో ఉంచారు.శుక్రవారం మధ్యాహ్నం ఆయన భౌతిక దేహాన్ని సందర్శించి పూలమాలతో యూనియన్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు.రాంబాబు భౌతిక దేహం దగ్గర "జోహార్ కామ్రేడ్ అయినాల రాంబాబు..జోహార్ జోహార్" అంటూ యూనియన్ నాయకులు నినదించారు.సుదీర్ఘకాలం ఆర్టీసీలో కండక్టర్ గా పనిచేసిన రాంబాబు ఈ నెలలోనే రిటైర్ కావాల్సి ఉందని ఆయన ఆకస్మిక మరణం అత్యంత బాధాకరమన్నారు.ఈ శోకసమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని దివంగత రాంబాబు భార్య ప్రమీల, కుమారుడు సాకేత్ లకు యూనియన్ నాయకులు సూచించారు. ఈ సందర్భంగా రాంబాబు తో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్రంశెట్టి వెంకటేశ్వర్లు,రీజనల్ కమిటీ ప్రచార కార్యదర్శి తోకల బాబు, ఖమ్మం డిపో కమిటీ కార్యదర్శి గుగ్గిళ్ళ రోశయ్య, కోశాధికారి సరిత సీనియర్ నాయకులు మిరియాల వెంకటేశ్వర్లు,ఆర్టీసీ ఉద్యోగుల పొదుపు మరియు పరపతి సహకార సంఘం(సిసిఎస్) ప్రతినిధి గుండు మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ కిడ్జ్‌లో ఉత్సాహంగా వన మహోత్సవం

- **మొక్కలు నాటిన చిట్టి చేతులు**
- **ఆకట్టుకున్న చిన్నారుల వన మహోత్సవ ర్యాలీ**

**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్:** స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శుక్రవారం పాఠశాల చిన్నారులు వనమహోత్సవంనిర్వహించారు. తమ చిట్టి చేతులతో రహదారుల ఇరువైపులా మొక్కలు నాటారు. పలు రకాల పూల మొక్కలు, పండ్ల నిచ్చే మొక్కలు, నీడ నిచ్చే మొక్కలను తమ చిట్టి చేతులతో ఉత్సాహంగా నాటారు. గుంతలు తీసి ఆ గుంతలో మొక్క నాటి నీరు పోసి ఆనందో త్సవాలతో ఈ వేడుకలో పాల్గొన్నారు. మొక్కలు నాటిన చిన్నారులే ప్రతిరోజు ఆయా మొక్కలను సంరక్షించే విధంగా జాగ్రత్తలు తీసుకున్నారు. తొలుత పాఠశాల చిన్నారులు మొక్కలతో నగరంలోని వివిధ ప్రాంతాలలో ప్రదర్శన నిర్వహించారు. మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం. మొక్కలు నాటి ప్రాణవాయువును పిలుద్దాం. ఇంటింటా మొక్కలు నాటుదాం ఊరంతా పచ్చదనం నింపుదాం. గ్లోబల్ వార్మింగ్ ఇస్ గ్లోబల్ వార్నింగ్ అనే నినాదాలు ఉన్న ప్లకార్డ్లతో చిన్నారులు నిర్వహించిన ర్యాలీ అందరినీ ఆలోచింపజేసింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా భూమి వేడెక్కడం పెను ప్రమాదంగా మారుతుందని, ఈ విపత్తు నుంచి రక్షించుకోవడానికి మొక్కలు నాటి చెట్లు పెంచడమే అందరి కర్తవ్యం అని పేర్కొన్నారు. మనల్ని రక్షించే ఓజోన్ పొర పదిలంగా ఉండాలంటే అందరూ వన మహోత్సవాలు నిర్వహించాలని కోరారు. వన మహోత్సవ వేడుకల్లో విద్యార్థులంతా భాగస్వాములై నాటిన ప్రతి మొక్కను చెట్టుగా ఎదిగేంతవరకు పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.






# నూతన కలెక్టర్‌ని కలిసిన పెట్రోలియం డీలర్స్



**ఖమ్మం కలెక్టరేట్, కెరటం న్యూస్:** ఖమ్మం జిల్లా పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ సభ్యులు నూతన కలెక్టర్ శ్రీ ముజమ్మిల్ ఖాన్ ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు, ప్రస్తుతం ఉన్న ఇంచార్జి తూనికలు మరియు కొలతల ఆఫీసర్ స్థానం లో పెర్మనెంట్ ఆఫీసర్ ని నియమించమని కోరారు. ఈ కార్యక్రం లో అసోసియేషన్ ప్రసిడెంట్ ఈశ్వరప్రగడ రంగనాథ్, సెక్రటరీ కూరపాటి మంజుల, ట్రేసర్ వజినేపల్లి శ్రీనివాసా రవికుమార్, డీలర్స్ నాగబాతిని రవి, మోతుకూరి గోపాల రావు, సన్ ఉదయ్ ప్రతాప్, కీమా నాయక్, మాగంటి ప్రసాద్, విప్లవ కుమార్, వేగలం శ్రీనివాస్ , మలిశెట్టి వరుణ్, దమ్మాలపాటి నగేష్ , మద్ది పిచ్చయ్య, దిలీప్ రెడ్డి, నాగబాతిని భాస్కర్ రావు పాల్గొన్నారు.

## రేపు జిల్లాకు ఎంపీ రఘురాం రెడ్డి

- ప్రమాణ స్వీకారం తర్వాత తొలిసారి ఖమ్మానికి



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్ :** ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి శనివారం జిల్లాకు రానున్నారు. ఢిల్లీలోని 18వ లోక్ సభలో పార్లమెంట్ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేశాక.. జూన్ 24 నుంచి కొనసాగిన తొలి విడత పార్లమెంట్ సమావేశాల్లో పూర్తిస్థాయిలో పాల్గొని ఇక్కడికి వస్తున్నారు. తన పర్యటనలో భాగంగా తొలుత ఉదయం 11గంటలకు కాంగ్రెస్ జిల్లా కార్యాలయానికి వెళతారు. తన భారీ విజయానికి సహకరించిన పార్టీ పెద్దలు, శ్రేణులకు కృతజ్ఞతలు తెలపనున్నారు. అనంతరం ఉదయం 11:30గంటల నుంచి ఎస్ఆర్ గార్డెన్స్ సమీపంలోని బ్లూ సీ విల్లా నివాసంలో అందుబాటులో ఉంటారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వచ్చి ఎంపీ రఘురాంరెడ్డిని కలవొచ్చు. పార్టీ శ్రేణులకు, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సేవ చేసుకుంటానని ఎంపీ ఓ ప్రకటనలో తెలిపారు.

# ఓటమి రేపటి విజయానికి నాంది..

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** ఓటమి విజయానికి నాంది కావాలని, ఓటమికి నిరుత్సాహ పడొద్దని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశా రు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమౌతున్న యువతీ, యువకుల మధ్య కూర్చొని, సమస్యలు సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమౌతున్న యువతీ, యువకులతో మమేకమై పోటీ పరీక్షలకు సన్నద్ధం కావాల్సిన విధానంపై అవగాహన కల్పించారు. ఎప్పుడు శ్రమపై దృష్టి పెట్టాలని, ఖచ్చితంగా ఫలితం వస్తుందని తెలిపారు. సిలబస్‌ను అనుసరించాలని ఆయన అన్నారు. ఒకరినొకరు సహకరించుకోవాలని, తమకు తెలిసిన విషయాలు ఒకరినొకరు పంచుకోవాలని ఆయన అన్నారు. ఇంటిని, చదువును బ్యాలన్స్



చేరుకోవాలన్నారు. నిరాశ, నిస్పృహలకు లోనికావద్దని, ఆశావాహ దృక్పథంతో ముందుకు వెళ్లాలని అన్నారు. పరిస్థితులు లక్ష్య సాధనకు అడ్డంకులు కావని, అవకా శాలను విజయాలుగా మలచుకోవాలని అన్నారు. చదువుతో పాటు అరగంట ఆటలు, వ్యాయామానికి ఖచ్చితంగా కేటాయించాలన్నారు. మానసికంగా దృడంగా ఉండాలని, సమస్యలకు ఆందోళన చెందకుండా, పరిష్కారానికి యోచన చేయాలన్నారు. గ్రంథాలయ అవరణను కలెక్టర్ పరిశీలించారు. టాయిలెట్లు, త్రాగునీటి సమస్య ఉన్నట్లు తెలుపగా, పరిష్కా



రానికి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. గ్రంథాలయాన్ని నిర్వహణ బాధ్యతలు, యువతీ, యువకులు ఒక జట్టుగా ఏర్పడి చేపట్టాలని, గ్రంథాలయ తాళంచెవులు తీసుకొని, తెరవడం, మూయడం బాధ్యత మీలో ఒకరికి వంతుల వారిగాఅప్పగించాలని ఆయన అన్నారు. కావాల్సిన స్టడీ మెటీరియల్ వివరాలు సమర్పిస్తే, అందుబాటులో ఉంచడానికి చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా లైబ్రేరియన్ నాగన్న, తదితరులు ఉన్నారు.

## పచ్చిపాల భద్రయ్యను పరామర్శించిన పువ్వాళ్ళ, రాయల నాగేశ్వరరావు



**కారేపల్లి, కెరటం న్యూస్:** కారేపల్లిలో పురుగు మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడి ఖమ్మం ప్రధాన ప్రభుత్వ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూన్న రైతు పచ్చిపాల భద్రయ్య ను డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పరామర్శించారు. ఆరోగ్య వివరాలు డాక్టర్స్ ని అడిగి తెలుసుకున్నారు,మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

## ముున్సిపల్ వార్డ్ ఆఫీసర్లు, శానిటేషన్, మెప్మా సిబ్బందితో సమావేశం



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** శానిటేషన్ మెప్మా సిబ్బందితో జరిగిన సమావేశంలో చైర్ పర్సన్ మొండి తోక లత , కమీషనర్ సిహెచ్ వేణు సిబ్బంది కి తగు సూచనలు తెలుపుతూ తప్పనిసరిగా ప్రతి మంగళవారం, శుక్రవారంలు డ్రై డే లు నిర్వహించాలని, మధిర పట్టణములో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వార్డు ఆఫీసర్ లు ఎప్పటి కప్పుడు వార్డ్ లలో తిరుగుతూ ఉండాలని తెలిపినారు. ఈ సమావేశంలో మేనేజర్ రవీంద్ర కుమార్ గారు, మున్సిపల్ సిబ్బంది మరియు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## అల్లినగరం పాఠశాలలో పివిఆర్ అండ్ ఎస్ ఆర్థిక సహకారంతో నోట్ బుక్స్ పలకల పంపిణీ



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** అల్లీనగరం పాఠశాలలో పివిఆర్ అండ్ ఎస్ సౌజన్యంతోపాఠశాలలోని విద్యార్థులకు పలకలు,నోట్ పుస్తకాలు పంపిణీ చేయటం జరిగింది. నోట్ పుస్తకాలు పారుపల్లి వెంకటేశ్వరావు, ఆర్థిక సహాయం చేయటం జరిగింది.నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథి వాసిరెడ్డి బాబూరావుతో పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తెల్లమేకల శ్రీనివాసరావు, పద్మజ, అంగన్వాడీ టీచర్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## బాలాజీ తండాలో 8 లీటర్ల గుడుంబా పట్టివేత

- 150 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం..



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** శుక్రవారం గార్ల మండలం లోని బాలాజీ తండాలో గార్ల ఎస్ఐ ఎన్ జీనత్ కుమార్ సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అదే గ్రామానికి చెందిన అజ్మీర రేనా తన ఇంటి నందు 8 లీటర్ల సారా మరియు 150 లీటర్ల బెల్లం పాలకం కలిగి ఉండటంతో 8 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకుని, 150 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి అజ్మీర రేనా పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గార్ల ఎస్ఐ ఎన్ జీనత్ కుమార్ తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిబ్బంది కానిస్టేబుల్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు..

## విషజ్వరాలతో మంచాన పడిన చిన్న కిష్టాపురం ప్రజలు..



- హెల్త్ క్యాంపులు పెట్టాలని డిమాండ్ చేస్తున్నా న్యూ డెమోక్రసీ గార్ల మండల కార్యదర్శి జి సక్రు

**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** గార్ల మండలంలోని చిన్నకిష్టాపురం గ్రామ పంచాయితీలోని గిరిజన తండాలలో గ్రామ పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం మూలంగా తొలకరి వానలకే, పారిశుధ్యం లోపించి ప్రజలు విష జ్వరాలతో మంచాన పడ్డారని సుమారు 15 రోజులుగా మంగలి తండా, ఎస్టీ కాలనీల ప్రజలు విష జ్వరాలతో బాధపడుతూ, నేడు గ్రామాల వ్యాప్తంగా ఇంటికి ముగ్గురు నలుగురు చొప్పున జ్వరం వచ్చి, బయ్యారం ,మహబూబాబాద్, గార్ల, ఖమ్మం తదితర పట్టణాలలోని ఆసుపత్రులలో వైద్య నిమిత్తం వెళుతూ, పంటలు పండించాల్సిన సమయంలో వారు కూడపెట్టుకున్న సొమ్ము ఆసుపత్రులలో తగలేయాల్సిన దుస్థితి దాపురించిందని స్థానిక ఆశా వర్కర్లు ఇస్తున్న మందు బిళ్ళలతో జ్వరాలు తగ్గకపోగా, నేటిదాకా స్థానిక ముల్కనూరు పిహెచ్సి వైద్యులు పట్టించుకున్న పాపాన పోలేదని కాగా స్థానిక గ్రామపంచాయతీ కార్యదర్శి గానీ, సిబ్బంది గానీ పారిశుధ్య దిశగా ఏమాత్రం పట్టించుకోకపోవడంతో పిచ్చి మొక్కలు, మురికి కాలువలలో మురికి,దోమలు పేరుకుపోయి ప్రజలు నానావస్థలు పడుతున్నారని ఈ సందర్భంగా ఈ గ్రామాలలో పర్యటించి పరిశీలించిన సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గార్ల మండల కార్యదర్శి జీ.సక్రు ,ఇంటింటికి తిరిగి వాడవాడలా పరిశీలించి, స్థానిక గ్రామపంచాయతీ అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు.అలాగే స్థానిక పిహెచ్సి వైద్యులు గాని, గార్ల పెద్ద ఆసుపత్రి వైద్యులు గాని తక్షణం స్పందించి, హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, జిల్లా పంచాయతీ అధికారులు వెంటనే స్పందించి గ్రామపంచాయతీ అధికారులపై వైద్య సిబ్బందిపై తక్షణం చర్యలు తీసుకోవాలని, మరియు వెను వెంటనే శానిటేషన్, బ్లీచింగ్, ఫాగింగ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల స్థానిక గ్రామపంచాయతీ పీహెచ్సీ ఎదుట ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యాధి బారిన పడిన భానోత్ సిరి, వేణుగోపాల్, ఆంగోత్ సరిత,హనీ, బాధావత రామ్ సింగ్, బుజ్జి,బిక్షం, కమల, నునావతులాలు, కవిత బిందు, సింధు ,సోనా, వీరు, హారికలతోపాటు ఇంకా అనేకమందిని పరామర్శించి ధైర్యం చెప్పారు.

# యూపీ ముఖ్యంత్రి య్యోగి ఆదిత్యనాధ్ రాజీనామా చేయాలి

- **విశ్వ సమాజం వ్యవస్థాపకులు విశ్వ జంపాల..**



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** 121 మరణిం చి, ఎందరో గాయల పాలైన బోలే బాబా ఘటనకు ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వ వైఫల్యమే ప్రధాన కారణమని ఈ ఘటనకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహిస్తూ ఉత్తరప్రదేశ్ ముఖ్యమ ంత్రి యోగి ఆదిత్యనాథ్ రాజీనామా చేయాలని విశ్వ సమాజం వ్యవస్థాపకులు విశ్వ జంపాల శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఉత్తర ప్రదేశ్ బోలే బాబా ఘటనలో మరణిం చిన వారికి 30 లక్షల రూపాయలు, గాయపడ్డ వారికి పది లక్షల రూపాయలు నష్ట పరిహారం గా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చెల్లించాలని బోలే బాబా లాంటి ఘటనలు పునరావృత్తం కాకుం డా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందు చూపుగా తగు జాగ్రత్తలు, చర్యలు తీసుకోవాలని మూఢ నమ్మకాలను పెట్టుబడిగా పెడుతూ ప్రజలను అజ్ఞానంలోకి అంధకారంలోకి నెట్టివేస్తున్న బాబాలను నియంత్రించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నామని 121 మంది మరణా నికి, ఎందరో క్షతగా త్రులు కావడానికి కారణమైన బోలే బాబాను మూడు నెలల్లో విచారించి కఠినంగా శిక్షించాలని ప్రజలు బాబాల మాయ మాటలు విని మోసపోవద్దని ప్రాణాలను బలి పెట్టుకోవద్దని చైతన్యవంతంగా ఆలోచించాలని బోలే బాబా ఆస్తులు మొత్తం జప్తు చేసి మరణించిన వారి కుటుంబాలకు, గాయపడ్డ వారికి నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నామని ఉత్తరప్రదేశ్‌లో బోలే బాబా ఘటనలో మరణించిన 121 మందికి ప్రగాఢ సంతాపాన్ని, వారి కుటుంబాలకు సానుభూతిని తెలియజేస్తున్నామని విశ్వ జంపాల విశ్వ సమాజం వ్యవస్థాపకులు తెలిపారు..

## మధిరలో ఐటీ హబ్ కోసం స్థలం పరిశీలన





**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:**మధిరలో ఐటి హబ్ కోసం మధిర శాసనసభ్యులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సూచనల మేరకు మదిర ఎమ్మార్వో వి వెంకటేశ్వర్లు,15 వార్డ్ కౌన్సిలర్ కోనా ధని కుమార్, పారుపల్లి విజయ్, పల్ల పోతు ప్రసాదరావు, రంగా శ్రీనివాసరావు, రాజేంద్ర స్థలం పరిశీలన చేశారు. మధిర టూ టౌన్ లో ట్రెండ్స్ దగ్గర, మదిర మెయిన్ రోడ్ లోని వినాయకుని గుడి దగ్గర, మదిర క్లబ్ కాంప్లెక్స్ దగ్గర, శ్రీ శక్తి భవన్ స్థలాలను పరిశీలించారు.

## బదిలీ అయిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలి: టీఎస్ యుటిఎఫ్



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** ఇటీవల ఉపాధ్యాయ బదిలీల లో విద్యార్థుల నిష్పత్తికి అనుగుణంగా వారిని రిలీవ్ చేయకుండా పాత పాఠశాలలోనే కొనసాగించడం వల్ల ఉపాధ్యాయులు బదిలీ అయ్యి కూడా ఉపయోగం లేకుండా పోయింది. పరిస్థితులను వెంటనే సరిదిద్దాలని వారి స్థానంలో విద్యా వాలంటీలను నియమించి బదిలీ అయిన ఉపాధ్యాయులను తక్షణమే రిలీవ్ చేయాలని మండల అధ్యక్షులు బందారు నాగరాజు అధ్యక్షతన జరిగిన టిఎస్ యుటిఎఫ్ ఎర్రుపాలెం మండల కమిటీ సమావేశంలో జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు అనుమోలు కోటేశ్వరావు డిమాండ్ చేశారు. మండలంలో హైస్కూల్లో, ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు నిష్పత్తి కనుగుణంగా విద్యా వాలంటీలను తక్షణమే నియమించి విద్యావ్యవస్థను కాపాడాలని కోరారు.

## సీజనల్ డిసీసెస్, అంటు వ్యాధులపై అవగాహన సమావేశం



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** మధిర మండల సమావేశంలో గ్రామపంచా యతీ సెక్రటరీలు,ఐకెపి,హెల్త్, మహి ళశిశు సంక్షేమ శాఖ,ఎలక్ట్రికల్, ఇరిగే షన్ శాఖ సిబ్బందితో ఎంపీడీఓ వెంక టేశ్వర్లు, మండల పంచాయతీ అధికా రి శాస్త్రి, వైద్యాధికారి డాక్టర్ పృథ్వీ ఆరోగ్య అవగాహన కల్పించారు. ఎంపీవో శాస్త్రి మాట్లాడుతూ వర్షాకా లంలో వరదలు చెరువు కట్టలు తెగట ం కరెంటు పోల్స్ విరిగిపోవడం,డ్రైనేజ్ సిస్టం సరిగ్గా లేకపోవడం,అంటు వ్యాధులు, ఫ్రైడే కార్యక్రమాలు నిర్వహ ణపై అవగాహన కల్పించారు. డాక్టర్ పృథ్వీ మాట్లాడుతూ ప్రజలంతా పరిస రాలు పరిశుభ్రత పాటిస్తూ,ప్రతిరోజు ఫ్రైడే డ్రైడే పాటిస్తూ ప్రతి మంగళ వారం, శుక్రవారం డ్రైడే, డివాటరింగ్ పాటించాలని వైద్య సిబ్బందికి సహకరి ంచాలని, జ్వరాలు వచ్చిన వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించాలని మధి ర, మాటూరుపేట, దెందుకూరు హాస్పి టల్స్‌లో అన్ని రకాల రక్త పరీక్షలు, మందులు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణకు ఏర్పాట్లు

- **దేశంలో సమానత్వం, స్వేచ్ఛ కోసం అంబేద్కర్ చేసిన త్యాగం, కృషి ముందు తరాలకు ప్రేరణగా నిలుస్తుంది**
- **బాపనపల్లి సుందర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కన్వీనర్**



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** గార్ల మండలం పెద్ద కిష్టాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కన్వీనర్ బాపనపల్లి సుందర్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని సొంత ఖర్చులతో త్వరలో ఆవిష్కరిం చనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బాపనపల్లి సుందర్ మాట్లాడుతూ ఈ చైతన్యం దేశవ్యాప్తం కావాలని భాష వేరే కావచ్చు, భావనలు వేరే ఉండవ చ్చు. కానీ, తెలంగాణలో అమలవు తున్న పథకాలన్నీ అంబేద్కర్, పూలే ఆలోచనా విధానాలకు దగ్గరగా ఉన్నవేనని అంబేద్కర్ ను ముందు పెట్టుకుని పనిచే యడం వల్ల ఆయన సిద్ధాంతా లు, ఆలోచనా విధానాలు ఆచరణలో పెట్టగలుగుతామని పాలకుల్లో ఒక విశ్వాసం కనిపిస్తున్న దని ఇలాంటి మహాత్ముల విగ్రహాలు ఏర్పాటు చేయడం వల్ల అంబేద్కర్ ఎవరు? ఆయన ఏం చెప్పారు? ఆయన ఆశయాలు ఏంటి? అనే విషయాలు ప్రజలు, ముఖ్యంగా రేపటి తరం తెలుసుకునే ప్రయత్నం చేస్తుంద ని ప్రజాస్వామ్యం, సమసమాజం, కుల వివక్ష, సామాజిక అసమానతలు, ఆర్థి క అసమానతలపై అంబేద్కర్ చేసిన ప్రసంగాలు, రచనలు ఎంతో గొప్పగా ఉంటాయని అసమానతలు తొలగిపో వాలంటే ప్రభుత్వాలు ఏం చేయాలో ఆయన చెప్పారని ప్రభుత్వాలు విఫల మైనప్పుడు ప్రజలు ఏం చేయాలో కూడా చెప్పారని ఆయన ఆలోచనా విధానాలపై ఒక వైపు ప్రజల్లో చైతన్యం కలుగుతుందని తెలిపారు.

## బోజడ్ల సూర్యరావును పరామర్శించిన సిపిఐ నాయకులు



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** సిపిఐ సీనియర్ నాయకు లు బోజడ్ల సూర్యరావు కాలుకి గాయమై అగ్రహారం గ్రామంలో తన కుతుర్ వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకుని సిపిఐ జిల్లా నాయకులు పోటు ప్రసాద్, ఏఐటిసి నాయకులు మరియు తెలంగాణ రాష్ట్ర సహకార ఉద్యోగుల అసోసియేషన్ కనకం జనార్దన్ , సిపిఐ జిల్లా నాయకులు తాటి వెంకటేశ్వరరావు, జితేందర్, ఎస్ కే జాన్ మియా, బోజెడ్ల ప్రభాకర్ రావు , ప్రసాద్ రావు లు స్వయంగా వెళ్లి బోజెడ్ల సూర్యారావు ని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని త్వరగా కోలుకో వాలని చెప్పి, సిపిఐ పార్టీకి సూర్యం సేవలు మరువలే మని ఇలాంటి వ్యక్తి ఈ సమాజానికి అవసరం అని అన్నారు.

## ఎస్.పి.ఎం.షెడ్డు కార్మికులు సీఐటీయూలో చేరిక



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** గత 15 సంవత్సరముల నుండి ట్రాన్స్పోర్టర్లు మరమ్మత్తులు , లోడింగ్ అన్ లోడింగ్లో పనిచేయుచున్న వీరికి కనీస వేతనాలు లేవని, ఉద్యోగ భద్రత లేదని, ఈపీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించలేదని వెట్టి చాకిరి పనిచేయడం జరుగుతుందని, కావున పీస్ రేటు విధానాన్ని రద్దుపరిచి కనీస వేతనాలు ఇచ్చి ఆదుకోవాలని వీరు, ప్రభుత్వాన్ని, యాజమాన్యాన్ని కోరారు. రాష్ట్రంలో కార్మికుల పక్షాన నిలబడి అనేక హక్కులు సాధించబడి అనేక మందికి ఉద్యోగ భద్రత గుర్తింపు, అనేక మందిని పర్మనెంట్ ఉద్యోగులుగా నియ మించే వరకు పోరాడిన యూనియన్‌గా సిఐటియుకి పేరు ఉన్నదని కావున ఈ సంఘం చేసే పనులు పట్ల ఆకర్షితులై ఇష్టపూర్తిగా సంఘంలో చేరినట్లు తెలియజే శారు. ఖమ్మం జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు, కంపెనీ కార్యదర్శి ఎం ప్రసాద్, విద్యుత్ సిఐటియు జిల్లా అధ్యక్షులు బి.పుష్ప రాణి, కార్యదర్శి కామినేని నాగేశ్వరరావు, నల్లమోతు సీతయ్య వారి ఆధ్వర్యంలో యూనియన్ లో చేరారు. సభ్యులను యూనియన్ కండువా కప్పి సభ్యత్వము అందజేసి యూనియన్ లో చేర్చుకొనడం జరిగినది. వీరితో కమిటీగా నియమించడం జరిగినది. కమిటీ అధ్యక్షునిగా కే.రాజశేఖర్, కార్యదర్శిగా దావూద్, గౌరవ సలహాదారులుగా భూక్య శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, కోటయ్య, ఖరీమ్, ఉపేందర్‌లను కమిటీగా నియమించారు.